క్లుప్తంగా

అన్ని కులాలకు న్యాయం చేస్తున్న కేసీఆర్



మహబూబాబాద్: సీఎం కేసీఆర్ అన్ని కులాలకు న్యాయం చేస్తున్నారని ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో గంగమ్మ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నిధులు కేటాయించాలని ఎమ్మెల్యేకు వినతి ఇచ్చారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ చిట్యాల జనార్దన్, గంగపుత్ర సంఘం నాయకులు నాగయ్య, డోలి సత్యానారాయణ, అనిల్, పరమేష్, కనుకయ్య పాల్గొన్నారు.

జోరుగా పారిశుద్ధ్య పనులు



నర్సింహులపేట: వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు గ్రామాల్లో వీధుల్లో బురద, మురుగు నీరు, చెత్త పేరుకుపోవడంతో ఆదివారం జీపీ సిబ్బంది జోరుగా పారిశుద్ధ్య పనులు చేపట్టారు. సైడ్ కాలువల్లో బ్లీచింగ్ పౌడర్‌ను చల్లినట్లు ఎంపీడీఓ సత్యనారాయణరెడ్డి తెలిపారు.

వరదలకు వైకుంఠధామం ధ్వంసం



మరిపెడ రూరల్: మరిపెడ మండలం ఉల్లెపల్లి గ్రామశివారు ఆకేరు వాగు ఒడ్డుపై నిర్మించిన శ్మశానవాటిక ధ్వంసమైంది. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఆకేరు వాగు పొంగి పొర్లడంతో వాగు ఒడ్డున నిర్మించిన శ్మశానవాటిక వరద ఉధృతికి పూర్తిగా కుప్పకూలింది. శ్మశాన వాటికను పునరుద్ధరించాలని గ్రామస్తులు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

ఇల్లు మంజూరు చేయాలి



గార్ల: గార్లలోని పుట్టకోట బజారులో మస్నా ప్రసాద్ పెంకుటిళ్లు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నానిపోయి కూలిపోయే దశలో ప్రమాదకరంగా ఉంది. ఈసందర్భంగా బాధితుడు మాట్లాడుతూ.. కులవృత్తితో వెదురుతో చాటలు, బుట్టలు అల్లుకొని అమ్ముకుంటూ జీవిస్తున్నానని తెలిపాడు. పెంకుటిళ్లు కురుస్తుండటంతో ఇంటిపై నల్లపట్టాలు కప్పుకొని ఉంటున్నామని పేర్కొన్నాడు. గృహలక్ష్మి పథకంలో ఇల్లు మంజూరు చేయాలని ప్రసాద్ మండల అధికారులను వేడుకున్నాడు.

చెక్కు పంపిణీ

దంతాలపల్లి: పేదలకు వరం సీఎం సహాయ నిధి అని ఎంపీపీ ఓలాద్రి ఉమ మల్లారెడ్డి అన్నారు. మండలంలోని రామానుజపురం గ్రామానికి చెందిన ఐలయ్యకు ఆదివారం సీఎంఆర్‌ఎఫ్ చెక్కును అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ నాగయ్య, రైతు సమితి కోఆర్డినేటర్ మల్లారెడ్డి పాల్గొన్నారు.

రైతు బీమా నమోదు పరిశీలన



మహబూబాబాద్ రూరల్: రైతు బీమా నమోదు దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియపై జిల్లా వ్యవసాయ అధికారి భూక్య చత్రు నాయక్ ఆదివారం స్వయంగా పరిశీలన చేశారు. ఈ నెల 30వ తేదీతో రైతు బీమా నమోదు దరఖాస్తుల స్వీకరణ గడువు ముగిసిందని డీఏఓ అన్నారు. 2023–24 వార్షిక ఏడాదికి సంబంధించి జిల్లా వ్యాప్తంగా పాత రైతులకు సంబంధించిన రైతు బీమా నమోదు ముగియగా కొత్తగా పాసుపుస్తాకాలు వచ్చిన రైతుల నుంచి ఆగస్టు 5వ తేదీ వరకు రైతు బీమా నమోదు దరఖాస్తులు స్వీకరిస్తారని తెలిపారు.

భక్తి శ్రద్ధలతో మొహర్రం

తొర్రూరు రూరల్: మత సామరస్యానికి ప్రతీకగా నిలిచే మొహర్రం వేడుకలు మండలంలోని గుర్తూరు గ్రామంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు.

సీఎం కేసీఆర్‌కు కనువిప్పు కలిగిస్తాం

గూడూరు: జీపీ కార్మికుల సమస్యలు పట్టించుకోకపోవడం దారుణమని జీపీ జేఏసీ నాయకులు గోపాల్, సత్యనారాయణ అన్నారు. మండల కేంద్రంలో జీపీ కార్మికులు, ఉద్యోగులు చేపట్టిన సమ్మె ఆదివారం నాటికి 25వ రోజుకు చేరుకుంది. ఈసందర్భంగా వారు సమస్యలు పరిష్కరించేంత వరకు పోరాటం ఆపమని, కేసీఆర్‌కు కనివిప్పు కల్గించేంత వరకు నిరసన తెలుపుతామన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు వెంకన్న, మోహినోద్దీన్, సత్యనారాయణ, వీరమల్లు, ఐలయ్య, వెంకన్న, రాజు, వెంకటమ్మ, లచ్చమ్మ, కొమ్మాలు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ కార్మికులను గుర్తించాలి

తొర్రూరు: గ్రామ పంచాయతీ కార్మికులను ప్రభుత్వం గుర్తించాలని ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి రవి అన్నారు. పంచాయతీ కార్మికుల సమస్యలపై డివిజన్ కేంద్రంలో చేపట్టిన దీక్షా శిబిరాన్ని ఆదివారం ఐఎఫ్‌టీయూ, కాంగ్రెస్ నాయకులు సందర్శించి సంఘీభావం తెలిపారు. రవి మాట్లాడుతూ.. ఈనెల 31న కలెక్టరేట్ ఎదుట నిరసన తెలుపుతున్నామని పేర్కొన్నాడు. కార్యక్రమంలో నాయకులు సంతోష్, రాంరెడ్డి, మహేష్, రాజు, యాకాంబ్రం, రాజు, వెంకన్న పాల్గొన్నారు.

జీపీ కార్మికుల వంటావార్పు

కేసముద్రం: ఇనుగుర్తి మండలకేంద్రంలో జీపీ కార్మికులు రహదారిపై ఆదివారం వంటావార్పు కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు జాటోత్ రాములు, మంగీలాల్ పాల్గొన్నారు.

మహబూబాబాద్ రూరల్: సమస్యల పరిష్కారం కోరుతూ గ్రామపంచాయితీ సిబ్బంది చేస్తున్న సమ్మెలో భాగంగా మహబూబాబాద్ ఎంపీడీఓ కార్యాలయ సమీపంలో జీపీ కార్మికులు వంటావార్పు చేపట్టి తమ నిరసన తెలిపారు.

గార్ల: కనీస వేతన చట్టం అమలు చేయాలని కోరుతూ గార్లలో చేస్తున్న పంచాయతీ కార్మికుల సమ్మెల దస్తగిరి, అప్పిరెడ్డి, పి దాసు, కిషన్‌నాయక్, భద్రునాయక్, షైజాద్, శ్రీను, ప్రేమ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు..



గూడూరులో సమ్మె చేస్తున్న పంచాయతీ కార్మికులు



మహబూబాబాద్ రూరల్: వంటావార్పు చేస్తున్న జీపీ కార్మికులు



తొర్రూరు: దీక్షా శిబిరంలో పంచాయతీ కార్మికులు



గార్ల ఎంపీడీఓ కార్యాలయం ఎదుట..

పారిశుద్ధ్య సమస్యలపై దృష్టి సారించాలి

డోర్నకల్: క్రమంతప్పకుండా వర్షాలు పడుతుండటంతో మున్సిపాలిటీ పాలకవర్గం, సిబ్బంది పారిశుద్ధ్య సమస్యలపై దృష్టి సారించాలని ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ ఆదేశించారు. స్థానిక మున్సిపాలిటీ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తూ సమస్యల పరిష్కారం కోసం వార్డుల వారీగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని ఆదేశించారు. మున్సిపాలిటీ పరిధిలో కట్టడాలపై దృష్టి సారించి పన్నుల వసూళ్ల సక్రమంగా జరిగేలా చర్యలు చేపట్టాలని సూచించారు. మున్సిపాలిటీ పరిధిలో రూ.25కోట్ల నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులపై సంబంధిత అధికారులతో సమీక్ష జరిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న, వైస్ చైర్మన్ కేశబోయిన కోటిలింగం, కమీషనర్ మున్వర్ అలీ, డీఈ భద్రునాయక్, మహబూబాబాద్ మార్కెట్ చైర్మన్ కత్తెరసాల విద్యాసాగర్, తహసీల్దార్ స్వాతిబిందు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రెడ్యానాయక్

వరద బాధితులకు సరుకుల పంపిణీ



మహబూబాబాద్ అర్బన్: సరుకులు అందజేస్తున్న టీపీటీఎఫ్ నాయకులు

మహబూబాబాద్ అర్బన్: మోరంచపల్లి గ్రామ వరద బాధితులకు రూ.80వేల విలువ చేసే 14 రకాల నిత్యావసర సరుకులను తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ మహబూబాబాద్, భూపాలపల్లి జిల్లా శాఖల ఆధ్వర్యంలో ఆదివారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సిద్దోజు కవిత, మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మైస శ్రీనివాస్, మహబూబాబాద్, భూపాలపల్లి జిల్లాల అధ్యక్షులు చుంచు శ్రీశైలం, రాజ మల్లయ్య, రెండు జిల్లాల ప్రధాన కార్యదర్శులు పులిచింత విష్ణువర్ధన్ రెడ్డి, సేవా నాయక్, నాయకులు బలాష్టి రమేష్, రాజబాబు, అనిత, సతీష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

కేసముద్రం: మండలంలోని ధన్నసరి గామంలో వర్షంతో ఇళ్లు కూలిన బాధితులకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం నిత్యావసర సరుకులు, ఆర్థికసాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ బానోత్ వెంకన్న, పార్టీ అధ్యక్షుడు గోపాల వెంకటరెడ్డి, కొండా సురేష్, నరేందర్‌రెడ్డి, సత్యానందం, యాదగిరి, సుధాకర్ పాల్గొన్నారు.

గుండెపోటుతో కూలీ మృతి

మహబూబాబాద్ రూరల్: గుండెపోటుతో కూలీ మృతిచెందిన సంఘటన జిల్లా కేంద్రంలో ఆదివారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం అనంతారం గ్రామానికి చెందిన తోట నాగయ్య (50) కూలి పని కోసం జిల్లా కేంద్రంలో నిర్మిస్తున్న ఓ ప్రైవేట్ ఆస్పత్రి భవన పనులకు వచ్చాడు. ఈక్రమంలో అక్కడ ఇనుప చువ్వలు మోస్తుండగా కుప్పకూలి కిందపడిపోయాడు. గమనించిన తోటి కూలీలు ఆయనను చికిత్స నిమిత్తం ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి తరలించారు. నాగయ్యను పరీక్షించిన వైద్యులు గుండెపోటుతో మృతిచెందినట్లు ధ్రువీకరించారు. మృతుడికి భార్య, ముగ్గురు కుమారులు ఉన్నారు.

అనాథాశ్రమాల పేరుతో దందా..!

- నిబంధనలకు విరుద్ధంగా నిర్వహణ
- జిల్లాలో నాలుగు ప్రైవేట్‌వి..
- ప్రభుత్వ పరంగా రెండు బాల సదనాలు
- దాతలను తప్పుదోవ పట్టిస్తున్న ఇద్దరు నిర్వాహకులు

మహబూబాబాద్: అనాథ పిల్లలను ఆదుకోవడం కోసం ముందుకు వచ్చి సేవ చేయాలనే ఆలోచన రావడం అభినందనీయం. కానీ కొంత మంది అనాథ పిల్లలను అడ్డం పెట్టుకుని దందా చేస్తున్నారు. దాతలను తప్పుదోవ పట్టిస్తున్నారు. నిర్వహణ నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్నారు.

మహిళా శిశు సంక్షేమ శాఖ పరిధిలో బాలరక్షాభవన్ నిర్వహిస్తున్నారు. దాని పరిధిలోకి అనాథ ఆశ్రమాలు వస్తాయి. కాగా జిల్లాలో ప్రభుత్వ పరంగా జిల్లా కేంద్రంలో ఒకటి బాలుర బాల సదనం, మరొకటి బాలికల బాలసదనం ఉండగా వాటిలో 30మంది ఉన్నారు. నాలుగు అనాథ ఆశ్రమాలు ప్రైవేట్‌వి ఉన్నాయి. వాటిలో వారు ఇచ్చిన వివరాల ప్రకారం 91మంది ఉన్నారని బాలరక్షక్ కార్యాలయం అధికారులు చెబుతున్నారు. బాలల న్యాయ చట్టం–2015 ప్రకారం అనాథ ఆశ్రమాలు నడిపే వారు రిజిస్ట్రేషన్ చేయించుకుని సర్టిఫికెట్లు తీసుకోవాలి. ఆ దరఖాస్తులో హోం అడ్రస్, హోం ప్లానింగ్, ఫర్నిచర్ ఇతరత్రా అన్ని ఉండాలి. ఆ తర్వాత జిల్లా తనిఖీ కమిటీ దానిలో సీడబ్ల్యూసీ చైర్‌పర్సన్, జిల్లా బాలల సంరక్షణ అధికారి, ఒక ఎన్జీఓ, మెడికల్ నుంచి మెడికల్ ఆఫీసర్, సైకాలజిస్ట్ సభ్యులుగా ఉంటారు.

కమిటీ తనిఖీ తర్వాతనే నిర్వహణకు అనుమతి

పిల్లల సంఖ్యను బట్టి గదులు, సీసీ కెమెరాలు, బాత్‌రూంలు, మరుగుదొడ్లు ఇతరత్రా అన్ని సరిపోను ఉన్నాయా అని తనిఖీ చేసి కమిటీ లైసెన్స్ ఇస్తుంది. అది ఐదు సంవత్సరాలు ఆ తర్వాత రెన్యూవల్ చేసుకోవాలి వాటికి ఎలాంటి ఖర్చు లేకుండానే ఉచితంగా అనుమతి ఇస్తారు. నెలకోసారి వాటిని అధికారులు తనిఖీ చేస్తారు. దరఖాస్తు ప్రకారం పిల్లలు ఎంత మంది ఉన్నారు. ఇతరత్రా అన్ని పరిశీలిస్తారు. 18 సంవత్సరాల లోపు వారికి మాత్రమే.

నిబంధనలకు విరుద్ధంగా..

వాస్తవానికి అనాథ ఆశ్రమాలుగా పేరు పెట్టవద్దు వాటికి బాలసదనం అనే పేరు పెట్టాలి ఉంది. ఆ తర్వాత అనుమతి ప్రకారం నిర్వహన, మోనూ పాటించడం లేదు. రెండు రకాల రిజిస్టర్లు మెయింటెన్స్ చేస్తున్నారు. అధికారులు వచ్చినప్పుడు ఒక రిజిస్టర్ దానిలో పిల్లల సంఖ్య నిబంధనల ప్రకారం దాతలు వచ్చినప్పుడు వారి వద్దకు పోయినప్పుడు పిల్లల సంఖ్య ఎక్కువగా ఉండే రిజిస్టర్‌లు చూపిస్తున్నారు. ప్రధానంగా రెండు అనాథ ఆశ్రమాల నిర్వాహకులు మాత్రం ఇతర దేశాలలో ఉండే వారికి ఎన్‌ఆర్‌ఐలకు ఇతరత్రా వారికి పిల్లల సంఖ్య ఎక్కువగా ఉందని ఖర్చు ఎక్కువ అవుతుందని నానా రకాల డొనేషన్ రూపంలో దండుకుంటున్నారు. దాని ముసుగులో దాతలను తప్పుదోవ పట్టించి అడ్డగోలుగా వసూళ్లు చేస్తున్నారు. కొంత మంది ప్రముఖ వ్యక్తులతో పాటు కొంత మంది అధికారులు అనాథ పిల్లల మధ్య జన్మదినం ఇతరత్రా కార్యక్రమాలు నిర్వహించిన సమయంలో తల్లి దండ్రులు ఉన్న పిల్లలను కూడా చూపించి వారిని కూడా అనాథలుగా వారికి చెప్పి డబ్బులు దండుకుంటున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. అనాథ ఆశ్రమాలలో ప్రముఖుల జన్మదిన పెండ్లిరోజు జరుపుకున్న సమయంలో ఎక్కువ మంది పిల్లలు ఉన్నట్లు పత్రికల్లో వస్తున్నాయని దానిని బట్టి తగు చర్యలు తీసుకుంటామని అధికారులు చెబుతున్నారు.

యాకమ్మకు కవితా పురస్కారం

మహబూబాబాద్ అర్బన్: ఖమ్మం జిల్లాలో వురిమళ్ల ఫౌండేషన్ 5వ వార్షికోత్సవం సందర్భంగా అక్షరాల తోవ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి కవితల పోటీలో మానుకోట జిల్లాకు చెందిన డాక్టర్ తాళ్లపల్లి యాకమ్మ 'వెన్నెల గొడుగు' కవిత ప్రచురించారు. ఈ క్రమంలోయాకమ్మకు తృతీయ బహుమతి గెలుచుకుంది.

సీసీ రోడ్డు నిర్మించాలి

మహబూబాబాద్ రూరల్: మహబూబాబాద్ మండలంలోని దామ్య తండా గ్రామ పంచాయతీ పరిధిలోని జేత్యా (బోజ్యా) తండాకు సీసీ రోడ్డు నిర్మించాలని కోరుతూ స్థానికులు ఆదివారం బురద రోడ్డుపై కూర్చుని నిరసన తెలిపారు. కార్యక్రమంలో బానోత్ లింగ్యానాయక్, తేజావత్ అమ్రి, బుజ్జి, భారతి, భానోత్ వినోద, చాంప్ల, తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారులను ఆదుకోవాలి

కురవి: జిల్లాలో ఉన్న మత్స్యకారులను ప్రభుత్వం ఆదుకోవాలని మత్స్యకార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పిట్టల వెంకన్న ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు జిల్లాలోని చెరువులు, కుంటలు అలుగులు పోయడంతో చేపలన్నీ పోయాయని తెలిపారు. ప్రభుత్వం స్పందించి అన్ని గ్రామాల్లోని సొసైటీలకు చేప పిల్లలను పోసుకునేందుకు తక్షణమే రూ.5లక్షలు చెల్లించి ఆదుకోవాలని పేర్కొన్నారు.

సంక్షిప్త సమాచారం

కేసీఆర్ కిట్ అందజేత

గార్ల: ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే సుఖ ప్రసవాలను ఎక్కువగా ప్రోత్సహిస్తామని సీహెచ్‌సీ డాక్టర్ హనుమంతరావు అన్నారు. ఆదివారం స్థానిక సీహెచ్‌సీలో నవ్య అనే గర్భిణికి సుఖప్రసవం చేయగా పండంటి బిడ్డకు జన్మనిచ్చింది. ప్రసవం అనంతరం నవ్యకు కేసీఆర్ కిట్‌ను అందజేశారు.

సీఐకి సన్మానం

బయ్యారం: గార్ల–బయ్యారం సీఐగా బాధ్యతలు చేపట్టిన కోట బాబురావును ఆదివారం దళితరత్న అవార్డు గ్రహీత కొండ్ర ఎల్లయ్య తోపాటు దళిత సంఘాల నాయకులు సన్మానం చేశారు. కార్యక్రమంలో నాయకులు భిక్షపతి, నర్సయ్య, నరసింహారావు తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన ఆర్డీఓలు

చిన్నగూడూరు: మండలంలోని ఉగ్గంపల్లిలో ఎమ్మెల్యే రెడ్యానాయక్‌ను ఆర్డీఓలు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. నెక్కొండ తహసీల్దార్‌గా పనిచేసి ఆర్డీఓగా పదోన్నతి పొందిన ఉగ్గంపల్లి గ్రామానికి చెందిన డీఎస్ వెంకన్న, మహబూబాబాద్ ఆర్డీఓగా బదిలీపై వచ్చిన అలివేలు వేర్వేరుగా ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు.

కుసుమ హరినాథ లీలాదేవిల కల్యాణం

కేసముద్రం: మండల కేంద్రంలోని ఆర్యవైశ్య భవనంలో శ్రీ కుసుమ హరినాథ లీలాదేవి కల్యాణం ఆదివారం ఘనంగా నిర్వహించారు. శ్రీ కుసుమ హరినాథ ప్రచార సంస్థ 78వ ఆనంద మేళోత్సవంలో భాగంగా ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి కల్యాణం జరిపించారు. కార్యక్రమంలో సంస్థ బాధ్యులు తోట కరణ్‌చంద్, ఈశ్వర్ కుమార్, నాళ్ల మల్లికార్జున్ పాల్గొన్నారు.

చేనేత యువజన సంఘం కమిటీ ఎన్నిక

తొర్రూరు: మార్కండేయ చేనేత యువజన సంఘం నూతన కమిటీని ఆదివారం డివిజన్ కేంద్రంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా చిలుకమారి భాస్కర్, ప్రధాన కార్యదర్శిగా పారుపెల్లి శ్రావణ్‌కుమార్, కోశాధికారిగా ఆడెపు స్వామి, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. సంఘ గౌరవ అధ్యక్షుడు కందగట్ల సోమశేఖర్, నాయకులు వనం మోహన్, కూరపాటి జగన్‌ల సమక్షంలో కమిటీని ఎన్నుకున్నారు.



భాస్కర్, అధ్యక్షుడు

చికిత్స పొందుతున్న సర్పంచ్ మృతి

మరిపెడ రూరల్: మరిపెడ మండలం కోట్యతండా సర్పంచ్ తేజావత్ పూరి (70) శనివారం తెల్లవారుజామున గుండెపోటుకు గురైంది. కుటుంబ సభ్యులు ఖమ్మం తరలించి చికిత్స అందిస్తుండగా పరిస్థితి విషమించి ఆదివారం మృతి చెందింది. విషయం తెలుసుకున్న డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు.



తేజావత్ పూరి (ఫైల్)

వీఆర్‌ఏ మృతి

నర్సింహులపేట: మండలంలోని జయపురం గ్రామంలో అనారోగ్యంతో వీఆర్‌ఏ జెట్టి బిక్షం (71) ఆదివారం మృతి చెందాడు. బాధిత కుటుంబానికి దహన సంస్కారాల కోసం తహసీల్దార్ వివేక్ ఆదేశాల మేరకు డీటీ గద్దల సంజీవ కుటుంబాన్ని సందర్శించి రూ.10వేలు అందజేశారు. డీటీ సంజీవ పాడే మోశాడు. కార్యక్రమంలో వీఆర్‌ఏల సంఘం అధ్యక్షుడు నాగెల్లి శేఖర్, ఉపాధ్యక్షుడు ఉప్పలయ్య, వీఆర్‌ఏలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ

డోర్నకల్: ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న బీఆర్‌ఎస్ నాయకుడు బోడా హరిలాల్‌ను ఆదివారం ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ పరామర్శించారు. మున్సిపల్ ఆఫీస్ రోడ్డులో హరిలాల్ ఇంటికి వెళ్లి ఆయన భార్య మూడో వార్డు కౌన్సిలర్ బోడ అమలతో మాట్లాడారు. ఎమ్మెల్యే వెంట మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న, వైస్ చైర్మన్ కేశబోయిన కోటిలింగం, వార్డు కౌన్సిలర్లు ఉన్నారు.

నేడు పీసా గ్రామసభ

గార్ల: గార్ల గ్రామ పంచాయతీ కార్యాలయంలో నేడు సోమవారం పీసా చట్టం గ్రామసభ నిర్వహించనున్నట్లు సర్పంచ్ అజ్మీర బన్సీలాల్ ఆదివారం తెలిపారు. గ్రామసభకు ప్రజలు సకాలంలో హాజరు కావాలని సర్పంచ్ కోరారు.

కల్వర్టు పూడ్చిన వారిపై చర్య తీసుకోవాలి

మరిపెడ రూరల్: కావాలని కక్ష పూరితంగా వ్యవహరిస్తూ కల్వర్టును పూడ్చి సాగు పంటలను నీటిపాలు చేస్తున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని మండలంలోని కోట్యతండా గ్రామ పంచాయతీ పరిధిలోని చౌళ్లతండాకు చెందిన గిరిజన రైతులు తేజావత్ బిచ్చ, తేజావత్ వీరన్నలు డిమాండ్ చేశారు. ఈమేరకు చౌళ్లతండాని ప్రధాన రహదారిపై పూడ్చిన కల్వర్టు వద్ద ఆదివారం బాధిత రైతులు నిరసన వ్యక్తం చేశారు.

ఎరుకల సంఘం మహిళా అధ్యక్షురాలి ఎన్నిక

డోర్నకల్: మండల ఎరుకల సంఘం మహిళా అధ్యక్షురాలిని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలంలోని చిలుకోడు గ్రామంలో జరిగిన ఎరుకల సంఘం సమావేశంలో మండల అధ్యక్షురాలిగా పుట్టబంతి రమణను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

కట్టు కాల్వకు భారీగా గండ్లు



గార్ల: గార్ల మండలం ముల్కనూరు పంచాయతీలో గల కట్టు కాల్వకు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నాలుగు చోట్ల పడిన గండ్లను ఇరిగేషన్ అధికారులు వెంటనే పూడ్చాలని ఎంపీటీసీ మాలోత్ వెంకట్‌లాల్ డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన రైతులతో కలిసి కట్టుకాల్వకు పడిన గండ్లను పరిశీలించారు.

జామకాయలు కొనుగోలు చేసిన ఎంపీ



మహబూబాబాద్: జిల్లా కేంద్రంలో పలు కార్యక్రమాలకు హాజరైన ఎంపీ మాలోత్ కవిత మార్గమధ్యలో చిరు వ్యాపారులతో మాట్లాడి జామ కాయలను కొనుగోలు చేశారు.

పేద విద్యార్థులకు అండగా ఉంటాం



విద్యార్థిని అభినందిస్తున్న మంత్రి దయాకర్‌రావు

తొర్రూరు రూరల్: పేద విద్యార్థులకు అండగా ఉంటామని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. జేఈఈ అడ్వాన్స్ ఫలితాల్లో సత్తా చాటి ఐఐటీలో సీటు సాధించిన తొర్రూరు మండలం చెర్లపాలెం వాసి ధర్మారపు వాణిశ్రీని ఆదివారం హనుమకొండలో మంత్రి అభినందించారు. పేద విద్యార్థిని హిమాచల్ ప్రదేశ్‌లోని మండిలో సీటు సాధించడంపై హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థిని చదువుకు ప్రోత్సాహం అందిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్, చెర్లపాలెం ఎంపీటీసీ ధర్మారపు కిరణ్, మాజీ పీఏసీఎస్ చైర్మన్ నకిరెకంటి కొముర య్య, విద్యార్థిని తల్లిదండ్రులు నాగన్న, మహేశ్వరీ, హరిపిరాల సర్పంచ్ రావుల మమతారెడ్డి, నాయకులు రాయిశెట్టి వెంకన్న, ఉపేందర్‌లు పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి



నెల్లికుదురు: పంటలను పరిశీలిస్తున్న నాయకులు



మరిపెడ రూరల్: కోతకు గురైన పంట భూములను చూపిస్తున్న బాధిత రైతులు

నెల్లికుదురు: పది రోజులుగా కురిసిన భారీ వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులను ఆదుకొని నష్ట పరిహారం చెల్లించాలని సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా మూడు మండలాల కార్యదర్శి ఇరుగు అనిల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈమేరకు మండలంలోని వివిధ గ్రామాలల్లో వరదలకు కొట్టుకపోయి నష్టపోయిన పంటలను ఆదివారం పరిశీలించారు. పంటలు నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.30వేలు, ఇల్లు కూలిపోయిన వారికి రూ.3లక్షలు అందించి ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో ఈర్ల వెంకన్న, ఆమంద వెంకన్న, రమేష్, శ్రీను, శ్రీకాంత్, ఐలయ్య పాల్గొన్నారు.

కోతకు గురైన భూములను గుర్తించాలి

మరిపెడ రూరల్: రెండు ఏళ్లుగా ఏరు ప్రవాహంతో సాగు భూములు కోతకు గురికావడంతోపాటు ఇసుక మేటలు వేస్తున్నాయని మరిపెడ మండలంలోని తాళ్లఊకల్ శివారు పాలేరు వాగు పరివాహక ప్రాంత బాధిత రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు ఆదివారం ఇటీవల భారీ వర్షాలకు పాలేరు వాగు పొంగి పొర్లిపోవడంతో కోతకు గురైన పంట పొలాల భూములను విలేకరులకు చూపించారు. ప్రభుత్వం స్పందించి కోతకు గురైన భూములను గుర్తించి, ఆదుకోవాలని బాధిత రైతులు కోరుతున్నారు. కార్యక్రమంలో బాధిత రైతులు కోడికంటి లింగయ్య, సూర లింగయ్య, సూర నారాయణ, బానోతు శివ పాల్గొన్నారు.

అవినీతిపై విచారణ జరిపించాలి

మహబూబాబాద్ రూరల్: మహబూబాబాద్ మండలంలోని మాధవాపురం గ్రామ పంచాయతీ పరిధిలో జరిగిన నిధుల దుర్వినియోగంపై విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని మాధవాపురం ఉప సర్పంచ్ బొమ్మకంటి వీరన్న, 6వ వార్డు సభ్యుడు నక్క తిరుపతయ్య అన్నారు. ఆదివారం వారు మాధవాపురం జీపీలో జరిగిన అవినీతిపై విలేకరులకు వెల్లడించారు. మాధవాపురం జీపీ కార్యదర్శిగా వచ్చిన సతీష్ 2019 ఏప్రిల్ ఒకటోవ తేదీ నుంచి ఇంత వరకు ఆదాయ వ్యయాలపై వివరాలు అడిగితే ఇవ్వడం లేదన్నారు. ఎవరికి తెలియకుండా రూ.5లక్షల వరకు ఏడాది కాలంగా సర్పంచ్ బొబ్బ పద్మ, కార్యదర్శి సతీష్ అక్రమంగా ఉపసర్పంచ్ సంతకం లేకుండా డబ్బులు డ్రా చేశారని తెలిపారు. ఫోర్జరీ సంతకాలు పెట్టి నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డారని, దీనిపై జిల్లా కలెక్టర్, సంబంధిత శాఖ అధికారులు సమగ్ర విచారణ జరపాలని వారు కోరారు.

పంటలను పరిశీలించిన ఏఓ

బయ్యారం: మండలంలో సాగు చేసిన పత్తి, మొక్కజొన్న పంటలతోపాటు మిరప నారుమడులను ఏఓ రాంజీ ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇటీవల కురిసిన భారీ వర్షాలతో పత్తి, మొక్కజొన్న పంటలో నీళ్ల నిల్వకుండా చర్యలు చేపట్టి పోషకాలకు సంబంధించిన మందులను పిచికారీ చేసుకోవాలన్నారు.

భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



నెహ్రూసెంటర్: భవన నిర్మాణ రంగంలో పని చేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మంద శంకర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ధర్మన్న కాలనీలో సీఎస్‌సీ ఆధ్వర్యంలో కార్మికులకు ఆరోగ్య పరీక్షలు ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంద శంకర్ మాట్లాడుతూ.. కార్మిక కార్డు కోసం కార్మికశాఖ పాత పద్ధతిలోనే కొనసాగించాలన్నారు. 50 ఏళ్లు నిండిన కార్మికులకు నెలకు రూ.5వేల పెన్షన్, రేషన్‌కార్డు లేని వారికి లేబర్ కార్డు అందించాలన్నారు. సహజ మరణానికి రూ.5లక్షలు, ప్రమాద మరణానికి రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తండ శ్రీనాథ్, నజీర్, వెంకటేష్, యాస్మిన్, గౌస్య, అక్బర్, సోమక్క తదితరులు పాల్గొన్నారు.

సాక్షి
దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
మహబూబాబాద్: 9010144453
Office mail : wglsakshiadvt@gmail.com

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
ఎస్.కె. అన్వర్, (S.R) : 7997958185
ఎం. మురళి, (S.R) (తొర్రూరు) : 7680822646